**పిల్లలు పొరపాట్లు చేస్తారేమో అని పెద్దలు భయపడటం మంచిదే, ఆ పిల్లల యోగ్యత అర్థమయినా అలాగే అనుకుంటే...**

నేను నా కూతురు సంధ్యకు పెళ్ళి చేయాలని తలపెట్టి ఆమె అభిప్రాయం అడిగినరోజు, ఆమె చెప్పిన జవాబుకు, కోరిన కోరికకు నేను దిగ్భ్రాంతిలో క్షణం మునిగి, ఆ తర్వాత విచారంలోకి జారిపోయాను.

"అయితే నువ్వు కృష్ణమోహన్‌ను పెళ్ళి చేసుకుంటానంటావ్? అతనిలో ఏముందనీ?"

సంధ్య మాట్లాడలేదు. కృష్ణమోహన్‌లో ఏముందో ఏమిలేదో నాకు తెలిసిన దానికంటె నా కూతురికి ఎక్కువగా తెలుసని నే ననుకోను. అతను నాకు పూర్తిగా అపరిచితుడేంకాదు.

"ప్రేమించడం తప్పని నేననను. కానీ ఎందుకు ప్రేమించావనే ప్రశ్నకే నాకు సరి అయిన జవాబు కావాలి-" ఆమె ఈసారీ మాట్లాడలేదు.


"పోనీ అతనేమయినా పెద్ద అందగాడా? కాదు. పెద్ద ఉద్యోగస్థుడా? కాదు. బి.కాం. తర్వాత పోస్టు గ్రాడ్యుయేషన్‌కి యోగ్యతలులేక, స్థితిలేక చిన్న ఉద్యోగంలో స్థిరపడిపోయిన అతని ఆర్థిక స్థోమత నిన్నూ, నీ బిడ్డల్నీ నిశ్చింతగా బ్రతకడానికి ధైర్యాన్నిస్తుందంటావా? ఇది చెప్పు సంధ్యా?"

"అమ్మా!" బేలగా క్షణం నావైపు చూసి కాస్త తగ్గు స్వరంలోనే అయినా స్థిరంగా అంది సంధ్య.

"కృష్ణది చాలా చిన్న ఉద్యోగమే కానీ అతని సమర్థతమీద నాకు చాలా నమ్మకముంది మమ్మీ. తాగి తందనాలాడే రెండు వేల రూపాయల ఉద్యోగస్థుడికంటె సంపాదించిందంతా తెచ్చి నా దోసిట్లోపోసే నాలుగొందల ఉద్యోగస్తుడే నా కిష్టం మమ్మీ."

నేనిక్కడ ఆగాను. కాస్త ఆలోచించాను. "కానీ ఆ తర్వాత ఇతనుమటుకు తాగడనే గ్యారంటీ ఏమిటి?"

సంధ్య జవాబు చెప్పలేదు. నాలాగే ఆ పిల్లదగ్గర జవాబు సిద్ధంగాలేదు. గాలికంటె వేగంగా పరుగెడ్తున్న ఈ కాలంలో ఏది ఎలా మారుతుందో ఊహించడం కష్టంగానే వుంది. నా ఒక్కగా నొక్క కూతురు, నేను అపురూపంగా పెంచుకున్న సంధ్య మొహంచూస్తే నాకు జాలేస్తోంది. "పోనీ ఆ పిల్ల యిష్టప్రకారమే ఒప్పుకుందామా" అని క్షణం అనిపించినా. ఏది మంచో, ఏది చెడో గ్రహించలేని నా చిన్నారి సంధ్య భవిష్యత్తును ఆమె టీనేజ్‌మీద వదిలేసి నేను నిశ్చింతగా అవుననలేక పోయాను. అందుకే ఆమెను మంచిగా ఒప్పించడానికి ప్రయత్నించాను.




"చూడు సంధ్యా! నువ్వు కళ్ళింకా పూర్తిగా తెరవని పసి కందువు. నేను అనుభవంతో చెప్తున్నాను సంధ్యా- అతనిది మన కులంకాదు. మన అంతస్తుకాదు ఈ వివాహం సంఘ విమర్శకు కారణమవుతుంది. అతను చాలా అందగాడై, నిన్ను అమితంగా ప్రేమించేవాడై, నిన్ను కాలు కందనివ్వకుండా పోషించుకోగలవాడయితే, ఈ సంఘాన్ని నేను ఎదరించేదాన్నే నీకొరకు - కానీ ఇప్పుడు మాత్రం కాదు. వెళ్ళి పడుకో."

సంధ్య కదల్లేదు.

"వెళ్ళి పడుకో" మరలా అన్నాను.

"మమ్మీ."

ఏమిటన్నట్టు చూశాను.

"నువ్వు చెప్పేవేమీ కృష్ణకు లేవుగాని మమ్మీ, అతను నన్ను అపురూపంగా ప్రేమించగలడు మమ్మీ."

నేను విసుగ్గా చూశాను.

"మీ వయసులో అందరూ మీ కలాగే కన్పిస్తారు. అది నీ తప్పు కాదు. నీ వయసు తప్పు. ఇక మాట్లాడకు. వెళ్ళి పడుకో."

"అమ్మా!"

నేనిక నా కూతురికి చనువివ్వదల్చుకోలేదు. నయాన్నో భయాన్నో ఆపిల్ల మనసు మార్చి నిదానంగానైనా అన్నిటిలోనూ అధికుడిని నా సంధ్యకు భర్తగా తేవాలనే కోరికతో కాస కఠినంగానే అన్నాను.

"నేనింత చెప్పాకకూడా నీకతనే కావాలనుకుంటే ఇక నీ ఇష్టం సంధ్యా. కానీ మీ అమ్మ మాత్రం ఇక నీకు లేదనుకో."

"అయితే యిప్పుడెందుకు ఒప్పుకున్నట్టు?"

నా చేతిలోని వివాహ శుభలేఖ అందుకుంటూ అడిగింది నా స్నేహితురాలు మాధవి. ఆమె దగ్గర నా సంధ్య ప్రేమ



# అల్లుడు

పెళ్ళకూరు జయప్రద

వృత్తాంతాన్ని నేను దాచలేదు.

"డబ్బులేని మామూలు మనిషను కున్నానేగానీ. అతని అతి సాధారణమైన వ్యక్తిత్వం వెనక అంత గొప్ప హృదయ ముందని. ఇదుగో అతను మా సంధ్యకు వ్రాసుకున్న ఈ ఉతరం చదివేదాకా నాకు తెలియలేదు నువ్వూ చదువు"

నా ఉత్తరం అందుకుంటూ నావైపు నిశితంగా చూస్తూ అంది మధు. "అంత గొప్ప హృదయ ముందని ఆనాడే సంధ్య నీతో చెప్పింది. నీ అభ్యంతరమల్లా అతను అందగాడు కాదనీ, అంతస్థు లేదనీ కదా! ఇప్పుడవేమీ అతనికి క్రొత్తగా రాలేదుగా రేణూ!"

"ఒప్పుకుంటున్నాను మధూ. కానీ ఆరోజు టీనేజ్‌లో వున్న సంధ్య "నన్న తను అపురూపంగా ప్రేమించగలడు మమ్మీ" అన్నపుడు దానిని కేవలం ఆకర్ష ణగా మాత్రమే తీసుకున్నాను. పైగా ప్రేమించే వాళ్ళంతా సుఖపెట్టలేరనేది నా

వెలువడింది!
'జన సాహితి'తో
మా విభేదాలు
రచన : రంగనాయకమ్మ
వెల : 4-50 పేజీలు : 240
ప్రతులకు :
అరుణా పబ్లిషింగ్ హౌస్,
ఏలూరు రోడ్, విజయవాడ-2.




ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.
Address
Samaj Kalyan (R.L. 78)
(P. 0) Katri sarai (Gaya)

అనుభవం. నిజం మధు. డబ్బుండీ సుఖపడలేనట్టే ప్రేమించబడీ సుఖపడ లేని దురదృష్టవంతులు చాలా మందుంటారు."

"మా చిన్నన్న ప్రణయ వృత్తాంతం నీకు తెలుసుగా. మా సరళ వదినను మా చిన్నన్న చాలానే ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు. ఆమె లేందే బ్రతకలేనంతగా ప్రేమించాడు. కానీ మధూ మా సరళ వదిన మా చిన్నన్న తోటి జీవితంలో ఎంత నరకం అనుభవించిందో నాకు తప్ప మరెవ్వరికీ తెలీదు. పెళ్ళికి ముందు ఆమె తనతో ఎలాటి పరిస్థితుల్లో పిక్నిక్‌కి రాదన్నదో అర్థం చేసుకోక అలిగి, పెళ్ళయ్యాక వదిన బ్రతిమలాడినా, ఆమెను పంతానికి హనీమూన్‌కు తీసుకెళ్ళకుండా ఆమె కోరికను ఎలా సమాధి చేశాడో అలాగే జీవితాంతం ఆమెను నిండుగా ప్రేమిస్తూనే ఆమె ప్రేమను పొందుతూనే ఆమెను అర్థం చేసుకోక, ఆమెకు నరకాన్నే చూపించాడు. మొదటి పురిటికి ఏడవ నెలనే తీసుకెళ్తామని వచ్చిన తల్లిదండ్రుల్ని, వెళ్ళడం ఆచారమని చెప్పిన అత్తను, కాదనలేక వదిన ప్రయాణంకట్టే, నాలుగురోజులు తనూ నిద్రపోక, ఆ గర్భవతినీ నిద్రపోనీక ఆమె కంటి కాటుక చెరిపేసిన, మా చిన్నన్న ప్రేమలో నాకు ఔన్నత్యం కన్పించలేదు."

మాధవి నేను చెప్పేది శ్రద్ధగా వింటోంది నాలోనూ ఆవేశం ఇంకా చావలేదు.

"మా అరుణత్తయ్య నీకు తెలుసుగా ఆమెకు నన్ను తన కోడలుగా చేసుకోవాలని చాలా వుండేది యిష్టం. తన అన్న బిడ్డల్లో అందరికంటె నన్నెక్కువగా ప్రేమించేదామె. కానీ ఆమె ప్రేమ యెలాటిదంటె తను ప్రేమించిన వ్యక్తి లేదా అభిమానించే వ్యక్తిని తన పరిధిలోకి లాక్కుని కలిసి యిద్దరూ సుఖపడాలనే ఒక రకమైన స్వార్థంతో కూడుకున్నది. కాకపోతే నేను తన కొడుకుని యెందుకు కాదన్నానో, అర్థంచేసుకోకుండా నా పెళ్ళికి రావడం మానేసి నన్ను క్షోభకు గురిచేసేది కాదు.

"నాకూ మా అత్తకు మధ్య వుండేది నిజమైన ప్రేమ కాదనుకుందామా అంటే మా అమ్మకు మా పెద్దన్నకు మధ్య వుండేది కూడా నిజమైన ప్రేమ కాదనే అనాలి. తల్లి తన మొదటి బిడ్డను ప్రేమించలేదని ఎవరూ అనరు. కానీ ఇక్కడ అదే జరిగింది. మా అన్న కులాంతర వివాహాన్ని చేసుకున్నాడని ఆఖరి క్షణాలవరకు మా అన్నతో మాట్లాడలేదామె - తన కొడుకు, తన కోడలితో సుఖంగా సంతోషంగా వున్నాడని తెలిశాక. మా అన్న సంఘ విదూరమైన ఆ పెళ్ళి మా అందరి పెళ్ళిళ్ళకు ఏలాటి ఆటంకం కాలేదని తెలిశాక కూడా ఆమె తన పెద్ద కొడుకు నిర్ణయానికి సంతోషించలేదు అది సంఘభీతి కానీ మరేదయినా కానీ అలా సంతోషంగావున్న తన కొడుకును కోడలిని దొంగచాటుగానైనా చూడడానికి వెళ్ళని మా అమ్మ ప్రేమ మా అన్నను ఏమి సుఖపెట్టిందనీ? ఆ ప్రేమలో ఏం గొప్పతనం వుందని చెప్పు మధూ!

అందుకే సంధ్యనన్నతను ప్రేమిస్తున్నాడు మమ్మీ అని చెప్పినప్పుడు ఆమె మాటను అలక్ష్యంచేశాను. ప్రేమ అంటే ఎదుటివ్యక్తి కళ్ళనీళ్ళకు బాధపడేదిలా వుండాలి. తను ప్రేమించే వ్యక్తిని బాధ పెడ్తామేమో అనే స్పృహ వుండాలి అందులో. కానీ మధూ అలాటి ఉన్నతమైన ప్రేమను నా సంధ్యకు వెతికి పెట్టగలననే నమ్మకం నాకులేదు. అందుకే కనీసం రూపం, గుణం, డబ్బులోనైనా అధికుణ్ణి తేవాలని ఆశపడ్డాను. కానీ అతని హృదయాన్ని ఈ ఉత్తరం అద్దంలా చూపించిన తర్వాత కూడా నా కూతుర్ని కేవలం డబ్బుకు అమ్మేసి ఓ మంచి హృదయాన్ని పోగొట్టుకుని దురదృష్టవంతురాలిని చేసేంత క్రూరత్వం నాలో లేదు. నాలో వుండేదల్లా నా కూతురు సుఖపడాలనె స్వార్థం మాత్రమే. ఆ ఉత్తరం చదువు నువ్వు. నన్ను అర్థం చేసుకుంటావు"

ఆమె ఉత్తరం విప్పుతోంది. నేను తేలిగ్గా గాలి పీల్చుకున్నాను. "అమ్మో! ఈ ఉత్తరమే చూడకుండా వుండుంటే, నా మూర్ఖత్వంవల్ల నా సంధ్యకు ఎదురుపడ్డ అంధమైన జీవితాన్ని ఎలా కూలదోసుండేదాన్నో!"

"సంధ్యా! నిన్న బ్యాంక్‌కి ఆఫ్ పెట్టి పబ్లిక్ గార్డెన్స్‌కు రమ్మన్నావు. నువ్వు వస్తావని రాత్రి ఎనిమిది గంటల దాకా ఎదురు చూశాను. నీకేదో ఇబ్బంది తగిలుంటుంది. రాలేకపోయావని వెళ్ళిపోయాను నేను వెళ్ళిపోయాక నువ్వు వచ్చావేమోని వెళ్ళాక చాలాసేపు మథనపడ్డాను. నీ వుత్తరం తెచ్చిచ్చేదాకా నాకు నాకు స్థిమితంలేదు. సంధ్యా, ఆ ఉత్తరం మీ అమ్మగారిని వదులుకోలేని బలహీనత నాకేదో ద్రోహం చేస్తున్నాననే ఆత్మనింద, దానితాలూకు వ్యధ వుంది సంధ్యా! నిన్నా వ్యధనుండి దూరం చేయాలంటె రెండు మార్గాలు. ఒకటి మీ అమ్మగారు మారి సంతోషంగా మనిద్దరి వివాహం

చేయాలి- లేదా నేను నీకు సంతోషంగా దూరమయిపోవాలి. మొదటిది వీలవదు. కనుక రెండోది తప్పదు. నువ్వు సంతోషంగా వుండాలంటే ఇంతకంటే మరో మార్గం లేదు. ఈ నిర్ణయం నీ ఉత్తరంలో నీ కన్నీళ్ళు చూసిన వెంటనే నాలో జరిగిపోయింది.

నిన్ను వదులుకోవడం నాకు బాధగా లేదనుకోకు. వుంది. కానీ ఆ బాధ నిన్ను పోగొట్టుకుంటున్నాననే తప్ప నువ్వు నాకేదో ద్రోహం చేశావనీ, నమ్మించి మోసం చేశావనీ కాదు. నమ్మవా సంధ్యా! నువ్వు మటుకు ఏంచేయగలవు? కోరుకున్న నన్ను వదులుకోవడానికి సిద్ధపడుతున్నావంటే నువ్వెంత మానసిక సంఘర్షణకు గురి అయ్యుంటావో నేనూహించుకోగలను. అంతేగానీ నువ్వు మీ అమ్మకొరకు నన్ను వదులుకున్నావనో లేక డబ్బుకొరకు నన్ను కాదంటున్నావనో, నువ్వేలాంటి దానివో బాగా తెలిసిన నేను నీమీద నింద వేస్తే నాకంటె ఫూల్ మరొకడుండడు. నా సంధ్య మనసు నాకు తెలీనిదా?"

"చూడూ! నేను వేరే పెళ్ళి చేసుకుంటె కృష్ణ ఏమైపోతాడు" అని నువ్వు బాధపడద్దు. నేనేమికాను నిన్ను వదులుకోవడం నాకు జీవితంలోకల్లా తీరనిలోటే. కానీ నీ సంతోషంకొరకు నాకిది తప్పదని నన్ను నేను ఓదార్చుకుని మామూలు మనిషినై పోవడానికి ప్రయత్నిస్తాను. ప్రయత్నిస్తే మనం సాధించలేనిదేముంది చెప్పు?

నువ్వు మీ అమ్మను కాదని. ఆమెను వదలివస్తే నేను నిన్ను నా వైపునుండి యెలాటి బాధా అసంతృప్తి లేకుండా చూసుకోగలను. కానీ నువ్వు మీ అమ్మను వదలివచ్చి నాతో శాంతిగా సుఖంగా బ్రతకలేవు. నీ మనస్తత్వం నాకు బాగా తెలుసు. అప్పుడు నా ఓదార్పు నీకు చాలకపోవచ్చు. ఈ విషయం బాగా తెలిసిన నేను నిన్ను "మీ అమ్మ కాదంటె ఏమి? వచ్చేయ్. మనిద్దరం పెళ్ళిచేసుకుందాం" అని అడిగితే నేను పశువునో పశువులాటి మనిషినో కావాలి చిన్నా—మీ అమ్మ జ్ఞాపకాలతో బాధపడే నిన్ను నిస్సహాయంగా చూడగలిగే మనోబలం నాలో లేదు.అందుకే మనస్ఫూర్తిగా చెప్తున్నాను సంధ్యా. నువ్వు మరొకరిని పెళ్ళిచేసుకో. నువ్వు నన్నుకాక మరెవర్నో పెళ్ళిచేసుకుని, సుఖంగా శాంతిగా వుంటే.... అందుకు నేను బాధపడితే, నా అంత నీచుడు మరొక డుండడు. నా సంధ్య నాకు దూరమయింది అనే శూన్యం కొంతకాలం నన్ను బాధపెట్టవచ్చు. ఈ రోజున్నంత బాధ రేపుండదు. రేపున్నంత బాధ ఎల్లుండి ఉండదు. నీకూ అంతే


పునః ప్రారంభము జూన్ 3వ తారీఖు నుండి!

హల్లో! ఏమిటి మీరు ఆలోచిస్తున్నారు?

మీ పిల్లల చదువు గురించేనా?

ఆ.... ఆ.... ఇక వద్దు మీ ఆ ఆలోచన

ఇక మీకు వద్దు ఆ చింత — మేము వున్నాము మీ చెంత!

1962 సం॥లో మీ పిల్లల కోసం ఈ సంస్థను స్థాపించాము. మీ ఆదరాభిమానాలతో మీ చిన్నారుల భవిష్యత్తుకు బాటలు తీర్చిదిదుతూ దినదిన ప్రవరమానంగా వెలుగు బాటలోకి సాగిపోతుంది.

సైనిక స్కూలు కోరుకొండ, డెహరాడన్ మిలిటరి కాలేజి, పబ్లిక్ స్కూల్సులో ప్రవేశమునకు కేంద్ర స్కాలర్‌షిప్ పరీక్షలు; తాడికొండ, సర్వేల్లి, కొడిగన్‌హల్లి, వికారాబాద్ రాష రెసిడెన్షియల్ స్కూల్సు ప్రవేశ పరీక్షలకు, మొదలయిన కాంపిటీటివ్ పరీక్షలకు శిక్షణ నిచ్చుటలో పేరెన్నికగన్న దక్షిణ భారతదేశము నందలి ప్ర ప్రథమ సంస్థ

స్థాపితం : 1962 ఫోన్ : 22084



శ్రీ విద్యా విహార్

(ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)

రింగ్ రోడ్, లలితానంద నగర్,

నవభారత్ గెస్ట్‌హౌస్ దగ్గర,

గుంటూరు-522 006.

పట్టణ వాతావరణమునకు దూరంగా ప్రశాంత వాతావరణములో బాలబాలికలకు ఇంటిని మరపించు చక్కని హాస్టలు వసతి కలదు.

నర్సరీ నుండి మెట్రిక్ వరకు

ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలో బోధన

స్థానికులకు స్కూలు బస్సు సౌకర్యము కలదు.

వివరములకు వెంటనే ఉచిత ప్రాస్‌పెక్టస్‌కై వ్రాయండి.

ప్రిన్సిపాల్ : యం. వి. పూర్ణచంద్రరావు

డైరెక్టర్ : యం. వి. రామకృష్ణారావు

Applications are invited from experienced teachers to teach English medium classes preference will be given to Anglo- Indians, Tamilians and Keralites.

## సినీ క్విజ్ పోటీ

తెలుగు సినీ క్విజ్ పోటీ నెం-2 లో పాల్గొని రూ. 5,000 లు నగదు బహుమతులు గెలవండి! పోటీలో పాల్గొన్న సభ్యుల్లో ప్రతి నెలలో 5గురికి ఉచితంగా బెంగుళూరు నగర పర్యటన అవకాశం!! ఎంట్రీల కొరకు 30 పై. స్టాంపులు పంపుతూ వెంటనే వ్రాయండి.

విజయా బుక్ వరల్డ్,

40/1, ఏ.వి.రోడ్డు, బెంగుళూరు-2.

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.

# అశోకా పెన్స్ & బాల్ పెన్నులు

REGD. No. 143646

అశోకా పాళీలు లాంగ్ లైఫ్ పాయింట్లతో తయారు చేయబడుచున్నవి.

అశోకా పెన్ వర్క్సు, తెనాలి. (ఆంధ్ర)

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ రండి.

డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడి గుడివద్ద, తెనాలి

బ్రాంచి : 5/1, బ్రాడిపేట, గుంటూరు-2

ఉచితము! ఉచితము!

## తెల్ల మచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును త్వరలోనే చర్మం మామూలు రంగు పొందును. ప్రచారం నిమిత్తం ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి.

వివరాలకు :

Krishna Chandra Vaidaya (AJ)
P. o Katri Sarai (GAYA) INDIA


"అయ్యో! కృష్ణను కాదని వేరేవాళ్ళను చేసుకోవాల్సి వచ్చిందే" అని నువ్వు కొన్నాళ్లు బాధపడ్తావు. ఆ తర్వాత ప్రేక్టికల్‌గా ఆలోచించు— నేచురల్‌గా నా ఇన్‌ఫ్లుయన్సు నీ మీద తగ్గిపోతుంది. అంతేగానీ అమ్మనుకాదని నాతో నువ్వు వచ్చేసే నీ మనస్తత్వం ఎంత సున్నితమయిందంటే, నా కొరకే బ్రతికిన అమ్మకు ద్రోహం చేశాను అని నిన్ను నువ్వు నీ జీవితంలో ఎప్పుడూ క్షమించుకోలేవు. అలా నిన్ను నువ్వే క్షమించుకోలేని స్థితికి నిన్ను ఈడ్చి, నువ్వు బాధపడ్తుంటే చూస్తూ, నేను సుఖంగా బ్రతగ్గలనా?

చూడు సంధ్యా! నేను తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నాననుకోకు. నిన్ను నేను పెళ్ళి చేసుకుంటే అన్ని లాభాలూ నాకే- యెంతో యిష్టమైన భార్య, నీకుండే డబ్బుతో వచ్చే సుఖాలన్నీ నావి. వీటన్నిటినీ వృధాగా పోగొట్టుకోవడానికి నేనేమీ తెలివితక్కువ వాడినికాను-కానీ నీ విషయమేమిటి? సంఘంకన్నా అందరికన్నా ముందు నువ్వే ఫీల్ అవుతావు 'నేను అమ్మకు అన్యాయం చేశాను అని. అలా నీబాధను నీ వరంచేసి నాకు నీ దగ్గరనుండి సుఖాన్ని కొనుక్కోవాలని లేదు. పోనీ చెప్పు. నువ్వు మీ అమ్మని వదులుకుని సంతోషంగా రాగలిగితే దానివల్ల వచ్చే చెడ్డపేరును అశాంతిని నువ్వు తట్టుకోగలిగితే నేనెప్పుడూ సిద్ధమే సంధ్యా. నువ్వెలా చెయ్యమన్నా చెయ్యడానికి నేను సిద్ధంగా వున్నాను. కానీ నాకు తెలుసు నువ్వు అలా రాలేవని, వచ్చినా తట్టుకుని నిలబడలేవని అందుకే స్నేహితుడుగా సలహా ఇస్తున్నాను. నన్ను మర్చిపొమ్మని చెప్పడంలేదు. మన మధ్యవుండే అభిమానాన్ని అలా వుండనీ. కేవలం నాకు నువ్వు ఇవ్వదలచుకున్న స్థానాన్ని మాత్రం వేరెవరికైనా సహృదయుడికి మీ అమ్మకు, నీకూ కూడా నచ్చిన వాడికిమ్మని చెప్తున్నాను.

ఈ పై వాక్యాలు చదువుకు "కృష్ణకు కోపం వచ్చింది" అనుకుంటావు. అందుకే అంటాను, నేను నిన్ను పిచ్చిపిల్లా అని. నీమీద నాకు కోపమేమిటి? అలాటి దెప్పటికీ నా సంధ్యమీద నాకు రాదు. మొన్న ఫోన్‌లోకూడా అన్నావు. "నావల్ల నీ కెంత అశాంతి కృష్ణా!" అని. లేదు సంధ్యా! నీ ప్రేమ, నీ అభిమానం మూటకట్టుకుని బ్రతుకుతున్నాను. నువ్వు నా జీవితంలోకి ప్రవేశించనంత మాత్రాన అవి కరిగిపోతాయని నే ననుకోను. ఆ చల్లటిభావంతోనే నేను బ్రతికేయగలను. నిన్ను పూర్తిగా పొందలేని నేను దురదృష్టవంతుణ్ణే. కానీ సంధ్యా నీ అభిమానాన్ని పొందిన నా ఏకైక అదృష్టం ఆ దురదృష్టాన్ని నాకు గుర్తు చేయడంలేదు.

నీ ఉత్తరంలోని సంఘర్షణ గుర్తించాక నామీద నాకే చాలా కోపం వచ్చింది. నీ పరిస్థితులేమిటో నీకు నన్ను పెళ్ళిచేసుకునే అవకాశాలున్నాయోలేదో, లేదా నీ మనస్తత్వాన్ని బట్టి నువ్వు వాళ్ళనికాదని వచ్చి నాతో సుఖపడగలవో లేదో ఆలోచించకుండా నిన్ను నా ప్రేమలోకి లాగడం ఎంత పొరపాటో.

ఉత్తరంలో నుండి తలెత్తి మరో పేజీ తిప్పుతోంది మధు. ఆమె ఏ పేజీలో, ఏ భాగం చదువుతోందో నేను చెప్పగలను. అంతలా కంఠస్థమయింది ఆ ఉత్తరం నాకు. మధు కళ్ళు ఆసక్తిగా ఉత్తరంలోకి మళ్ళాయి.

నువ్వు బాధ అంటే ఎలాటిదో తెలీకుండా పెరిగావు. ఈరోజు నావల్ల నీకు ఇంత అశాంతి కలిగింది. దాన్ని పోగొట్టాల్సిన బాధ్యత కూడా నాదే. అందుకే నన్ను ఒకటి చెప్పనీ సంధ్యా! ఈ పెద్దవాళ్ళ అంతస్తు, హోదా, కుటుంబ సంప్రదాయాలు తప్పు. అబ్బాయి, అమ్మాయి మనసత్వాలు ఒకరికొకరికి సరిపోతాయా అని చూడరు. అది చూసుకోవాల్సిన బాధ్యత నీమీద పెట్టాల్సివస్తోంది సంధ్యా: నీ మనస్తత్వాన్నిబట్టి అతనితో నీ జీవితం కడదాక అందంగా, ఎలాటి కలతలు, అసంతృప్తి లేకుండా సాగుతుందోలేదో పరీక్ష చేసుకుని మరీ ఒప్పుకో సంధ్యా! నీ సంసారం చల్లగా లేకపోతే మాత్రం ఈనాడు నేను వేస్తున్న వెనకడుగుకు నేను పశ్చాత్తాపపడాల్సివుంటుంది.

నేను మరలా మరలా చెప్తున్నాను. ఇందులో నువ్వు నాకు చేస్తున్న ద్రోహం ఏమీ లేదు. పరిస్థితులలా వచ్చాయి. నా స్నేహితురాలు ఓ మంచి తోడును వెతుక్కుని సంతోషంగా వుండబోతుందంటే. నేను బాధపడితే, నీ సుఖానికి నేను ఏడిస్తే, స్నేహంఅనే పదానికి అర్థంలేదు. కాబట్టి సంధ్యా! మీ అమ్మ చెప్పినట్టేవిను. అలా వింటున్నావని పీసమెత్తుకూడా నీ మీద నాకు కష్టంలేదు. నా సంధ్య నాకు తెలిందా నేను అపార్థం చేసుకోవడానికి.

ఉత్తరం చదవడం పూర్తిచేసి తలెత్తి కాస్త తటపటాయిస్తూ అంది మధు

"అంతా జరిగిపోయిన యిప్పుడు నా అనుమానాన్నిబైటపెట్టడంలో వుపయోగం

ఏమీ లేదనుకో. కానీ రేణూ! ఈ ఉత్తరం చదివాక నీ కనుమానం వేయలేదూ ?"....

"తన తలిదండ్రుల మాటను కాదనలేక తనకొరకే నిర్దేశించబడ్డ అక్క కూతురు ఛాయను తిరస్కరించలేని కృష్ణ నీ తిరస్కారాన్ని పురస్కరించుకుని, సంధ్య దగ్గర నుండి మంచిగా, తెలివిగా వీడ్కోలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని."

నేను తేలిగ్గా నవ్వేశాను.

"నిజమే మధూ. మొదట ఉత్తరం పూర్తిచేయగానే నాలో కృష్ణమోహన్ అంటె కలిగిన భావం చెప్పనా ?"

ఈ రోజుల్లో ప్రేమించి, కారణాంతరాలవల్ల కాదన్న ఆడదాన్ని మోసగత్తెగా దూషించే మగవాళ్ళనే చూస్తున్నాను. నువ్వు మటుకేం చేయగలవు? పరిస్థితులలా వచ్చాయి" అని సంధ్యనే ఓదార్చిన కృష్ణమోహన్‌లో దైవత్వం కనబడింది నాకు.

"నిన్ను పెళ్ళి చేసుకున్నందువల్ల నాకన్నీ లాభాలే- ఎంతో యిష్టమైన భార్యవు నువ్వు. నీ డబ్బుతోవచ్చే సుఖాలు నావి. కానీ అమ్మను వదులుకుని నువ్వు సుఖపడలేవు. వద్దు సంధ్యా!"అన్న అతని నిజాయితీ నన్ను తృప్తి పరచింది.

"కోరుకున్న నన్ను వదులుకోవడానికి సిద్ధపడ్తున్నావంటె నువ్వెంత మానసిక సంఘర్షణకు గురిఅయ్యుంటావో నేనూహించగలను." అన్న కృష్ణలో నేను కోరుకున్న అండర్‌స్టాండింగ్ నేచర్ వుంది. "నీ సంతోషం కొరకు నాకిది తప్పదని నన్ను నేను ఓదార్చుకుని, మామూలు మనిషినై పోవడానికి ప్రయత్నిసాను" అన్న కృష్ణలో తన వాళ్ళ సుఖం కొరకు తన సుఖాన్ని కొంత వెచ్చించే అపురూపమైన మనస్తత్వం నాకు నచ్చింది. "అలా నీ బాధను నిపరం చేసి నీ ద్వారా సుఖాన్ని కోరుకోవాలని లేదు" అన్న అతని మాటల్లో అతనిలో హింసించే తత్వం లేదని అర్థమయింది.

"కృష్ణమోహన్‌ని చేసుకునే పక్షంలో మీ అమ్మ లేదనుకో" అని అనగలిగిన నా ప్రేమ "మీ అమ్మను వదులుకుని నువ్వు సుఖపడలేవు. నాకు తెలుసుసంధ్యా! అందుకే నీ జీవితంలో నుండి నేను తప్పుకుంటా"నన్న అతని ప్రేమముందు ఓడిపోయింది.

అందుకే నాలో నేను చాలా పశ్చాత్తాపపడ్డాను. ఈ ఉతరమే నా కంట పడకుండా వుండివుంటే నేను నా సంధ్యకు చాలా అన్యాయమే చేసుందును" అని కానీ, ఆ తర్వాత నా మనసులోని కృష్ణమోహన్ మీది ఆరాధనా భావాన్ని ప్రక్కకు పెట్టి


పాతికేళ్ళుగా విశేషఖ్యాతి పొందిన ఏకైక పుస్తకం

మీరు కూరలు, పచ్చళ్ళు, పొడులు, స్వీట్స్, హాట్స్ ఇంకా కూల్‌డ్రింక్స్.... ఏవి తయారు చేసుకోవాలనినా

శ్రీమతి మాలతీచందూర్‌గారి

**వంటలు - పిండివంటలు 18-00**

(426 రకాల వంటకాల పుస్తకం)

18 రూ॥లకే కొని తయారు చేసుకోండి. రుచికి రుచీ, చౌకకు చౌకా తృప్తికి తృప్తి వుంటుంది.

మీకు మాంసాహార పుస్తకం కావాలంటే

శ్రీమతి లక్ష్మీ ప్రసన్నంగారి

**పలావ్ - కుర్మా వంటకాలు 9-00**

మీకు శాకాహార మాంసాహార కూల్‌డ్రింక్స్ కలిపిన పుస్తకం కావాలంటే

జయలక్ష్మిగారి

**వంటలు - వార్పులు 8-00**

అన్ని షాపులలోనూ దొరుకుతవి. లేదా పుస్తకం ధర M. O. పంపండి.

**క్వాలిటీ పబ్లిషర్స్, విజయవాడ-2.**

ఊరగాయలకు అమూల్యమైన నూనెలు

అగ్‌మార్కు కాబడిన

**A. S. బ్రాండ్ పప్పు నూనె**

**మేన్షన్ బ్రాండ్ నువ్వుల నూనె**

❋ ఊరగాయలను మెత్తబడనీయవు. ❋ బూజు పట్టనీయవు.
❋ చాలాకాలము నిల్వయుండును. ❋అమితముగ రుచివికలుగజేయును

16, 4, 2 కేజీల డబ్బాలలో ప్యాకింగ్ చేయబడుచున్నవి.
ఇండియన్ గవర్నమెంట్ వారి అగ్‌మార్క్ పీలునుగమనించికొనుడి

డిపోలు : * డా. ఉళక్కీ స్ట్రీట్ తెనాలి. ఫోన్ : 150
* 1-3-166, రాజా మొదలియార్ స్ట్రీట్.
కలాసిగుడ, సికింద్రాబాద్. ఫోన్ : 76160

బళ్ళారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల, బరంపురం, కలకత్తా, జెంషెడ్‌పూర్, నాగపూర్‌లలో మాఏజెంట్లు కలరు.

Manufacturers స్థాపితం : 1910

**అంబటి సుబ్బన్న & కో., సామర్లకోట**

ఇండియాలో కెల్లా పెద్ద అగ్‌మార్క్ జింజిలీ ఆయిలు ప్యాకర్సు

మరలా తిరగా మరగా ఆలోచించాను. ఇదేమి చిన్న సమస్యకాదు. నా బంగారు తల్లి నిండు నూరేళ్ళ సమస్య. అలా ఆలోచిస్తున్న నాకు చప్పున ఛాయ గుర్తు కొచ్చింది. అతనికి ఛాయని యివ్వాలనుకుంటున్న అతని తలిదండ్రులకు సంధ్యతో తన కొడుకు వివాహం అంత సమ్మతమైన విషయమేమీ కాదు. బహుశ వాళ్ళు నేనన్నట్టే సంధ్యను చేసుకుంటే మేము నీకు లేమనుకో" అని అనుండవచ్చు. అందుకే తెలివిగల కృష్ణ మోహన్ తనమీద ఫిర్యాదు ఉంచుకోకుండా సంధ్యను నొప్పించకుండా మంచిగా వీడ్కోలు తీసుకుంటున్నాడేమోనని— వెంటనే ఫోన్ దగ్గరకు పరుగెట్టాను. కృష్ణ మోహన్ బ్యాంక్ ఫోన్ నంబర్ డయల్ చేశాను. కొన్ని నిముషాల తర్వాత అవతల కృష్ణమోహన్ గొంతు విన్పించింది.

"హలో ఆంటీ"

"హలో కృష్ణమోహన్ నీతో కొంచెం మాట్లాడాలయ్యా."

"చెప్పండి ఆంటీ."

"నీకు మా సంధ్యను చేసుకోవడం ఇషమేనా?" అని అడగబోయి ఆగిపోయాను.

ఊహూఁ ఫోన్‌లో ముఖభావాలు పట్టలేము. అందుకే ముఖాముఖి మాట్లాడాలి. అతన్ని మొహమాటపెట్టి, ఇరుకునపెట్టి వాళ్ళిద్దరి పెళ్ళి చేయడం నా అభిమతం కాదు. అతని ప్రేమ నిజమైందా? లేదా? అని తెలుసుకోవడమే నా ఉద్దేశం.

"ఊహూఁ ఇక్కడ కాదు. ఒకసారి ఇంటికి రాగలవా?"

"వస్తాను. ఆంటీ ఇప్పుడే వస్తాను" ఆ కంఠంలో కాస్త ఆతృత, కొంత ఆశ విన్పించాయి.

నేనింకా ఫోన్ దగ్గరనుండి లేవనేలేదు. ఎలా వచ్చాడో అంత తొందరగా వచ్చేశాడు కృష్ణమోహన్.

"కృష్ణా నీకు సంధ్యను పెళ్ళి చేసుకోవడం ఇష్టమేనా?" నేను ఎలాటి ఉపోద్ఘాతం లేకుండా అడిగిన ఆ ప్రశ్న అతని ముఖంలో కోటి బల్బుల కాంతి నింపింది.

"థాంక్స్ థాంక్స్ ఆంటీ" బహుశ అతనికి అంతకంటె భాష దొరికుండదు. ఆ క్షణంలో భాష ఏదైతే ఏం అతని కంఠం నిండిన సంతోషంలో కోటి కవిత్వాలున్నాయి.

నేను అంతటితో అతన్ని వదలదల్చుకోలేదు. "అయితే కృష్ణా! నువ్వు ఏమి అనుకోకపోతే - నువ్వు మా సంధ్యకు వ్రాసిన ఉత్తరం చదివాను. అందులో "మీ అమ్మకిష్టంలేని పెళ్ళి వద్దు" అని సంధ్యకు సలహా ఇచ్చావు. మరి ఇప్పుడు మీ తల్లిగార్కి ఈ వివాహం ఇష్టమని నేననుకోను. అలా మీ అమ్మగారికి ద్రోహంచేసి ఈ పెళ్ళెలా చేసుకుంటావు?"

అతను స్థిరంగా, దృఢంగా అన్నాడు:

"కాదు ఆంటీ. నేను సంధ్యతో అన్నది మీకు ద్రోహం చెయ్యొద్దనికాదు. ఇప్పుడైనాసరే మిమ్మల్నికాదని సంధ్యవచ్చి ఆమె నాతో సుఖంగా, సంతోషంగా వుండగలదనుకుంటె. ఆమెను స్వీకరించడానికి సిద్ధంగా వున్నాను. కానీ నాకు తెలుసు ఆంటీ మిమ్మల్ని వదిలి సంధ్య సుఖంగా శాంతిగా బ్రతకలేదు. అందుకే వద్దన్నాను. నా విషయం అలాకాదు. నేను సంధ్యను చేసుకోవడమన్నది మా అమ్మకు చేస్తున్న ద్రోహం అని అనుకోవడంలేదు. అమ్మ సమ్మతించక పోయినా, నేను సంధ్యతో ఏరకమైన గిల్టీనెస్ లేకుండా సుఖంగా వుండగలను. మా అమ్మ తన మూర్ఖత్వం తెలుసుకుని నా దగ్గర కొస్తుంది-ఆ నమ్మకం నాకుంది. అందుకే నేను ప్రయత్నిస్తాను."

"మరి ఛాయ?"

"ఆ విషయం నా కొదిలేయండి ఆంటీ. ఛాయను నేను మార్చుకుంటాను. ఛాయ నాకు అక్కకూతురు."

ఆఖరి ప్రశ్నగా అడిగాను.

"ఈ ప్రశ్నకు నాకు జవాబు కావాలి కృష్ణా. సంధ్య అంటే నీకెందుకంత ఇష్టం?"

ఆ ప్రశ్న అడిగానే కానీ అతను ఏమి జవాబు చెప్తాడో అని దడదడలాడే గుండెలతో ఎదురు చూశాను. అతనిచ్చిన జవాబుకు సంతృప్తిగా గాలి పీల్చుకున్నాను:

"నాకు సంధ్య అంటే ఇష్టం. అంత వరకే నాకు తెలుసు ఆంటీ! ఎందుకిష్టమో నాకు తెలీదు."

"నిజం మధూ, ఒకవేళ అతను సంధ్యలోని మంచితనం నాకిష్టం, సంధ్య రూపం నా కిష్టం అనంటే ఇంకాస్త ఆలోచించాల్సి వచ్చేది. నా సంధ్యలో మంచితనం తగ్గినా, రూపంపోయినా ఆమెను ఆమెగానే ప్రేమించగలడని అర్థమయింది. ఎదుటి వ్యక్తి నావల్ల బాధపడ్తుందేమో అనే స్పృహవుండే కృష్ణమోహన్ ప్రేమను ఇక పరీక్షకు పెట్టాల్సిన అవసరం నాకగుపించలేదు. అందుకే నా అంగీకారం తెల్పాను. అతను పదేపదే తన కళ్ళతోనే మూగగా తన కృతజ్ఞతలు తెల్పి వెళ్ళిపోయాడు.

"కానీ రేణూ, ఛాయకు అన్యాయం జరగలేదూ?"

"లేదు, లేదు మధూ. ఛాయ కోరుకుంటున్న వ్యక్తి కృష్ణ. కృష్ణా, సంధ్య ఒకరికొకరు కోరుకుంటున్న వ్యక్తులు. ఛాయ కృష్ణమోహన్ జీవితంలోకి ప్రవేశిస్తే నష్టపోయేది ముగ్గురూనూ. భార్యను ప్రేమించలేక కృష్ణ - కృష్ణలాటి ప్రేమ హృదయాన్ని భర్త దగ్గర నుంచి పొందలేక నిరాశపడే సంధ్య. భర్త ప్రేమను పూర్తిగా పొందలేని ఛాయ."

అందుకే పెళ్ళిమాటలకు కృష్ణమోహన్ ఇంటి కెళ్ళినపుడు మొదట నేను కలుసుకున్నది ఓ మూల అలిగి కూర్చున్న ఛాయనే. ఆమెతో:

"ఛాయా! ఛీ అలా అలగచ్చా? నీ చిన్నప్పటినుండి ఇంట్లో తిరిగేవాడు కృష్ణ. మరలా అతనే మొగుడేమిటి చప్పగా.

"నాకు ఛాయ వద్దమ్మా - సంధ్య కావాలి అనే కృష నీ కెందుకు?'ఎంచక్కా, నాకు ఛాయే కావాలి' అనేవాడిని తెస్తాను నీకు సరేనా?" అని నేనంటే సిగ్గుతో ఆనందంతో వెడల్పయిన ఆ పిల్ల కళ్ళను. "నీ యిష్టం నువ్వు కృష్ణను చేసుకుంటె నీకు అమ్మ లేదనుకో" అని నేనన్నప్పుడు కళ్ళలో నిరాశను పేదరికాన్ని నింపుకున్న నా సంధ్య కళ్ళతో పోల్చి చూచుకున్నాను.

"ఇప్పుడుచెప్పు మధూ, నేను పొరపాటు పడ్డానా? ఎవరికైనా అన్యాయం చేశానా? కాకపోతే నలుగురూ నాలుగు విధాలుగా అనుకోవచ్చు."

మాధవి తృప్తిగా నవ్వింది:

"అనుకోనీ- నీ కూతురు సుఖం కొరకు నీ పరువు పోతేనేం నీ ప్రతిష్ఠ పోతేనేం"- గొణిగినట్టుగా పరవశంగా అంది మాధవి.


## సినిమా తారలు

నేటిమేటి సినీ తారలు శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రదల ఫొటోల సెట్టు కావాలంటే 5 రూ॥లు. కేవలం ఒకే ఫొటో కావాలంటే రూపాయిన్నర. పాత కొత్త నటీనటుల, దర్శకుల, రచయితల, సినీ నిర్మాణ సంస్థల అడ్రసులు- ఫోను నెంబర్లుగల పుస్తకం కావాలంటే 2 రూ॥లు ఈ క్రింది అడ్రసుకు మని యార్డరు చేయండి.

వై. కె. మూర్తి,

దాసరివారి వీధి, విజయవాడ-2.